www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 9 డిసెంబర్ 2024

5

తిరుపతి



భార్యాభర్తలపై కర్రలతో దాడి
కేసు నమోదు

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని వికృత మాల గ్రామంలో భార్యాభర్తల పై దాడికి పాల్పడ్డ వారిపై ఏర్పడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. వికృత మాల గ్రామానికి చెందిన ఏ మునెమ్మ వయస్సు (50) భర్త ముని రెడ్డి పై కుటుంబ కలహాల కారణంగా అదే గ్రామానికి చెందిన కృష్ణమూర్తి, ధనంజయ , సుహాసినిలు శనివారం రాత్రి మునెమ్మ ఇంట్లోకి ప్రవేశించి కర్రలు, రాళ్లతో దాడి చేసి మునిరెడ్డి ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. ఆ సమయంలో గాయపడిన వారిద్దరూ గట్టిగా కేకలు వేయగా ఇరుగుపొరుగు రావడంతో దాడి చేసిన వారు పారిపోయారని అనంతరం గ్రామస్తుల సహాయంతో ఆదివారం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. ఏర్పడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని సిఐ జయ చంద్ర తెలిపారు.

బ్యాటరీ వాహనాలకు విశ్రాంతి

- వృద్ధులు, రోగుల అవస్థలు
- వీల్ చైర్‌కు వెయ్యి రూపాయలు?

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవ స్థానంలో డ్రైవర్ల కొరత ఏర్పడిం ది. దీంతో గత మూడు రోజులు గా బ్యాటరీ వాహనాలు తిరగడం లేదు. తూర్పు గోపురం, దక్షిణ గోపురాల వద్ద దేవస్థానం వారు బ్యాటరీ వాహనాలను ఏర్పాటు చేశారు. ఆలయం వరకు నడిచి వెళ్లలేని ప్రముఖులు, వృద్ధులు, రోగులకు బ్యాటరీ వాహనాలు ఎంతో సౌకర్యంగా ఉంటున్నాయి. అయితే బ్యాటరీ వాహనాలు నడిపే డ్రైవర్లకు డ్యూటీలు మార్చారు. కొత్త వారిని నియమించుకోవాల్సి వుంది. దీంతో మూడు రోజులుగా బ్యాటరీ వాహనాలు తిరగడం లేదు. కార్యాలయంలోని కారు షెడ్డుకే పరిమితమయ్యాయి. ఆలయం వరకు నడిచి వెళ్లడానికి వీల్ చైర్(మూడు చక్రాల సైకిళ్లు)ను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వీల్ చైర్లు నడిపేవారు రూ.500 నుంచి రూ.వెయ్యి రూపాయలు వరకు భక్తుల నుంచి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కొందరు భక్తులు సొంతంగా వీల్ చైర్లు తీసుకెళుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి బ్యాటరీ వాహనాలు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

జాతర నిర్వహణపై మాట్లాడుతున్న డిఎస్‌పి నరసింహమూర్తి

ఏడు గంగల జాతరకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

శ్రీకాళహస్తిలో ఈ నెల 10, 11వ తేదీల్లో నిర్వహించ నున్న ఏడు గంగమ్మల జాతరకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తు న్నట్లు శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహ మూర్తి తెలిపారు. స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయన ఏడు గంగమ్మల జాతర భద్రతపై మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏడు గంగమ్మల జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులకు ఉత్సవ కమిటీలతో పాటు రాజకీయ నాయకులు, ప్రజల నుంచి కూడా సహకారం కావాలని కోరారు. ప్రతి గంగమ్మ వద్ద సీసీ కెమెరాలు, వీడియో కవరేజీని కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు, ఉద్రేకతలను రెచ్చగొట్టే చర్యలు ఏవైనా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంగమ్మల దర్శనార్థం వచ్చే రాజకీయ నాయకులను సాధారణ భక్తుల్లాగే చూడాలి తప్ప, రాజకీయ నినాదాలకు తావుండకూడదని తెలిపారు. ప్రార్థనా మందిరాల వద్ద ఉద్రిక్తతలకు తావు లేకుండా ఉత్సవ కమిటీల నిర్వాహకులు సంయమనం పాటించాలన్నారు. లౌడ్ స్పీకర్లు, డీజేలకు అనుమతిలేదని స్పష్టం చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకుందామనీ, అలా కాకుండా ఉద్రిక్తతలకు కారణమయ్యే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐలు గోపి, వెంకటేశులు, తిమ్మయ్య, రవినాయక్ పాల్గొన్నారు.

జనసేనలో చేరుతున్న మాజీ కౌన్సిలర్ రామచంద్రయ్య, అనుచరులు

జనసేనలోకి మాజీ కౌన్సిలర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

:పట్టణంలోని 28వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ రామచంద్రయ్య ఆదివారం జనసేనలో చేరారు. ఆయనతో పాటు 15 మంది అనుచరగణం జనసేన తీర్థం పుచ్చు కున్నారు. వీరికి జనసేన ఇన్‌ఛార్జి వినుత జనసేన కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. జనసేన బలోపేతానికీ, కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్నిశలు పనిచేయాలని ఆమె కోరారు.

సామాన్యుడికి అందని గుడ్డు!

- రిటైల్ మార్కెట్లో రూ.8కి చేరిన ధర
- ఫాం గేట్ వద్దే రైతు ధర రూ.6.20
- చలికాలంతో ఉత్తరాదిలో పెరిగిన వాడకం
- క్రిస్మస్, నూతన సంవత్సరం నేపథ్యంలో స్థానిక వినియోగం
- పెరిగిన కోళ్ల మేత, రవాణా ఛార్జీల భారం
- కొనలేమంటున్న వినియోగదారులు



ప్రజాశక్తి -తిరుపతి టౌన్: రాష్ట్రంలో కొద్ది రోజులుగా నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బియ్యం, పప్పులు, నూనెలు ఏవీ కొనేలా లేవు. కూరగాయలు సైతం కిలో 60కి తక్కువ ఏదీ లేదు. కాస్తో కూస్తో కోడి గుడ్డే చవగ్గా ఉందనుకుంటే ఇప్పుడు అదీ కొండెక్కి కూర్చుంటోంది. రిటైల్‌గా ఒక్కో గుడ్డు రూ.7కి తక్కువ లేదు. కొన్ని జిల్లాల్లో రూ.8కి ఎగబాకింది. ఈ సీజన్లోనూ గుడ్డు ధర ఫాం గేటు వద్దే పరుగులు పెడుతోంది. ప్రస్తుతం రూ.6.20 తో పాత ధరను చేరుకొంది. ఈ ధర మరింత పెరిగే అవకాశం వుంది. హోల్‌సేల్ ధరే వంద గుడ్లు ధర రూ.700 కు చేరింది. రిటైల్ మార్కెట్లోకి వచ్చే సరికి మరో రూపాయి పెరిగి రూ.8కి కొనలేకపోతున్నారు. ఫాం గేటు వద్ద ధర పెరిగితే రిటైల్ ధర కూడా ఇంకా పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇంత ధర పెట్టి కొనలేమని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో రోజుకు 4.4 కోట్ల గుడ్లు ఉత్పత్తి

60 శాతం గుడ్లు పశ్చిమ బెంగాల్, బీహార్, అసోం, ఒడిశా, యూపీ తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటే మిగిలినవి స్థానికంగా వినియోగిస్తున్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉత్పత్తయ్యే గుడ్లలో అధిక శాతం స్థానికంగానే వినియోగమవుతున్నాయి. శీతాకాలం కావడంతో ఉత్తరాది రాష్ట్రాల్లో డిమాండ్ ఎక్కువై ఎగుమతులు పెరిగి ఫాం గేటు ధర పెరుగుతోంది. గత డిసెంబరు 27న ఫాం గేట్ వద్ద రూ.6.20 తో అత్యధిక ధర నమోదైంది. ఆతర్వాత తగ్గినా.. మళ్లీ క్రమేపీ పెరిగి గురువారం రూ.6.20కి చేరింది. మరోపక్క రైతులకు కూడా మేత ధరలు, రవాణా ఖర్చులూ పెరిగిపోయాయి. ధరలు పెరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు. రైతులకు ఎలాంటి సహాయం చేయడంలేదు. దీని ప్రభావం ధరలపై పడుతోంది.

రైతుకు లాభం లేదంటున్న పౌల్ట్రీ వర్గాలు

రైతుకు లాభం లేదని, ప్రస్తుతం గుడ్డు ధర ఆశాజనకంగా ఉన్నప్పటికీ, ఎగుమతుల్లో ఇతర రాష్ట్రాల పోటీ, పెరిగిన మేత ధరలతో రైతుకు వచ్చే ప్రయోజనం ఏమీ లేదని పౌల్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ కొద్ది కాలంగా పౌల్ట్రీలు విస్తరించాయి. ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరిలో 60 శాతం గుడ్లు ఉత్పత్తి చేస్తారు. ఇవి పక్క రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయి. రాయలసీమ ఉత్తరాంధ్రలో ఉత్పత్తి ఎక్కువయినా ఆయా స్థానిక జిల్లాల్లోనే వినియోగిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇక్కడ నుంచి వెళ్లే ఒక్కో గుడ్డుపై రూపాయి వరకు రవాణాకు ఖర్చవుతుండగా అక్కడి గుడ్లపై 25 పైసల లోపే ఉంటోంది. దీంతో అక్కడి మార్కెట్ ధరకు తగ్గించి అమ్మడం వల్ల నష్టపోతున్నామని కోళ్ల రైతులు అంటున్నారు.

పెరిగిన కోళ్ల మేత, రవాణా ఛార్జీల భారం

మరోపక్క కోళ్ల మేతలో ఎక్కువగా వాడే మొక్కజొన్న ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఎక్కువ సాగవుతోంది. ఇక్కడికి వచ్చేసరికి రవాణా ఛార్జీల భారం పెరిగిపోతోంది. దీనికి తోడు ఇథనాల్, ఆల్కహాల్ పరిశ్రమలు మొక్కజొన్నతో పాటు కోళ్ల మేతలో వాడే పాడైన బియ్యం నూకలను కూడా భారీగా కొనేస్తుండటంతో ఇవి రైతాంగానికి దొరకడంలేదు. గతంలో పంట వచ్చిన సమయంలో కిలో రూ.18 ఉండే మొక్కజొన్న ఇప్పుడు రూ.27 ఉంది. దీంతో నిర్వహణ భారంగా మారిందని రైతులు చెబుతున్నారు. ఏడాది సగటు రైతు ధర రూ.5.75 ఉంటేనే గిట్టుబాటు అవుతుందని, ఈ ఏడాది రూ.5 లోపే ఉండటంతో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇది సీజన్... చలి ఎక్కువగా ఉండే నవంబరు నుంచి ఫిబ్రవరి నెల వరకు పౌల్ట్రీకి సీజన్‌గా భావిస్తారు. ఏటా ఈ కాలంలో రైతు ధర పెరుగుతూ ఉంటుంది. ఉత్తరాది రాష్ట్రాల్లో చలికాలంలో చేపల లభ్యత తగ్గుతుంది. దీంతో అక్కడ గుడ్ల వినియోగం పెరుగుతుంది. రాష్ట్రంలోనూ చలి కాలంలో గుడ్ల వినియోగం ఎక్కువగానే ఉంటుంది.

కార్తీక మాసం ముగిసింది. దీనికి తోడు క్రిస్మస్, నూతన సంవత్సరం వస్తుండడంతో కేక్‌లకు డిమాండ్ పెరిగింది. కేకులలో కోడిగుడ్లు తప్పనిసరిగా వాడతారు. సంక్రాంతికి కూడా గుడ్లకు డిమాండ్ ఎక్కువే. అందువల్ల ఇప్పటి నుంచే గుడ్లు ధర పెంచేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రభుత్వం ఆదుకుంటేనే పౌల్ట్రీలకు మనుగడ మేత ధరలు, నిర్వహణ భారం విపరీతంగా పెరిగిపోయి గుడ్డు ధరగిట్టుబాటు అవ్వక కొన్నేళ్లుగా కోళ్ల పరిశ్రమ తీవ్ర నష్టాల్లో ఉంది.మొక్కజొన్న, నూకలను ఇథనాయిల్, ఆల్కహాల్ కంపెనీలు ముందుగానే టోకుగా కొనేస్తుండటంతో కోళ్లకు మేత దొరకడం కష్టమవుతోంది. మొక్కజొన్న, ఎఫ్‌సిఐలో పాడైన బియ్యం, నూకలను సబ్సిడీపై అందించి ప్రభుత్వం ఆదుకోవాలని పౌల్ట్రీ రైతులు అంటున్నారు.

ఎస్వీయూ వేదికగా ఉరకలేసిన యువ తరంగం

- 'వుయ్ రన్ ఫర్ తిరుపతి'కి విశేష స్పందన
- వేలాదిగా పరుగుపందెంలో పాల్గొన్న యువత

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్), యాంటీ నార్కోటిక్స్ పోలీస్ విభాగం "ఈగల్" – ఎస్వీయూ ఎన్ఎస్ఎస్ విభాగం – వి వైబ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన వి రన్ ఫర్ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా ఉరకలేసింది. తారకరామా స్టేడియం నుంచి ఎస్వీయూ రైలు బ్రిడ్జి మీదుగా చెర్లోపల్లి క్రాస్ వరకు సాగిన 10 కే రన్, 5కే రన్, 3కే రన్ యువతలో ఉత్సాహాన్ని, క్రీడాకారులు, పోలీస్ వారు 10కే రన్ ను ఎంచుకోగా, విద్యార్థులు 5కే రన్ ఎంచుకోగా, మిగిలిన పిల్లలు, పెద్దలు అందరూ ఉత్సాహంగా 3కే రన్ నూ ఎంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ తిరుపతి ఆధ్యాత్మిక, విద్యా, సాంస్కృతిక రాజధానే కాకుండా క్రీడా రాజధాని గానూ నిలుస్తు ఉందన్నారు. 10 కె రన్ నిర్వాహకులు మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ బాబును సూచనల ప్రకారం తిరుపతిలో అనేక విద్యా సంస్థలు ఉన్నకారణంగా యువతలో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు తిరుపతిలో 10కె రన్ నిర్వహించినట్లు చెప్పారు. తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో మెలగాలని, డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎస్వీయూ విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు లు మాట్లాడుతూ ఈ పరుగు కార్యక్రమం విద్యార్థులలో, యువతలో కొత్తఆలోచనలను రేకెత్తిస్తుందని, తద్వారా అది వారి అభ్యున్నతి ఉన్నతకి సహకరిస్తుందన్నారు. ఈగల్ ఎస్పీ నగేష్ "సే టు నో డ్రగ్స్" స్లోగన్ చేస్తూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని పెంచే కార్యక్రమాల పట్ల మొగ్గు చూపాలని అన్నారు. నిర్వాహకురాలు సజ్జ రాగ వీణ మాట్లాడుతూ మహిళ ఎలాంటి కార్యక్రమాలైనా దిగ్విజయంగా నిర్వహిస్తుందని నిరూపించేందుకే ఇలాంటి కార్యక్రమాలను ఎంచుకున్నా నన్నారు. సభ వేదిక పైకి ముఖ్య అతిథులను ఎస్వీయూ ఎన్ఎస్ఎస్ బ్యూరో కోఆర్డినేటర్ డాక్టరు పాకనాటి హరికృష్ణ సాదరంగా ఆహ్వానించగా, రఫిక్ ఫ్రాక్తాతో, బిగ్ బాస్ ఫ్రేమ్ కిరాక్ సీత, నేహా చౌదరిలు నాట్యాలతో, సాంస్కృతికా కార్యక్రమాలు రన్ కూ వచ్చిన వారిని ఉర్రూతలు ఊగించింది.

మూడు అంచలుగా 10కె, ఫైవ్ కే, 3కే రన్

కార్యక్రమం అనంతరం మొదట 10 కే రన్‌నూ, కొంత సమయం తర్వాత 5కె రన్ ను, చివరగా త్రీ కె రన్‌ను ముఖ్య అతిథులు శాప్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, ఈగల్ ఎస్పీ నగేష్, ఎస్వీయు విసి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, డిఎస్పి వెంకట్ నారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హరికృష్ణ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.

విజేతలు వీరే...

టెన్ కె రన్ వరుసగా మొదటి, రెండు, మూడవ స్థానంలో పురుషులు అఫాన్, బ్రహ్మారెడ్డి, అనిల్ దక్కించుకోగా, మహిళలలో సమీన్, దేవరకొండ త్రివేణి, క్షీరసాగర రామస్మిత దక్కించుకున్నారు. వారికి తిరుపతి ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, శాప్ చైర్మన్ రవి నాయుడు మెడల్స్ ను, నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరణి శివ, ఎస్వీయు పోలీస్ స్టేషన్ సీఐ రామయ్య, డా. మహేంద్ర చౌదరి, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టరు వివేక్, అర్బన్ టెక్ తేజా రెడ్డి, తెలుగు యువత రంజిత్, మహేష్ యాదవ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో గూడూరు ఆర్‌టిసి డిపో ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

జిల్లా వ్యాప్తంగా పోరాటాలు

-ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజినల్ అధ్యక్షులు డి మల్లికార్జున్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : సస్పెన్షన్‌కు గురైన ఆర్‌టిసి కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజినల్ అధ్యక్షులు డి మల్లికార్జున్ పేర్కొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ గూడూరు డిపోలో కార్మికుల అక్రమ సస్పెన్షన్‌లను రద్దు చేయాలని కోరుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో నాయకులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన చేపట్టిన నిరసనలు ఆదివారం నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజినల్ అధ్యక్షులు డి మల్లికార్జున్ మాట్లాడుతూ ఇప్పటికైనా డిపో మేనేజర్ స్పందించి 1/2019 సర్క్యులర్ ప్రకారం అక్రమ సస్పెన్షలను రద్దుచేసి కండక్టర్, డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సిఐటియు అనుబంధ ప్రజా సంఘాలను కలుపుకుని ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రిలే నిరాహార దీక్షలు, వంటావార్పు కార్యక్రమం డిపోలోనే దీక్ష శిబిరంలోనే నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ పోరాటాలు ఎలా ఉంటాయో తెలిసేలా చూపుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూ ఎఫ్ సీనియర్ నాయకులు ఎం శేషయ్య, సిహెచ్‌రాము, జిఎస్ మన్యం, పి కిరణ్ రఘురాం, ఎస్‌ఎస్‌వికృష్ణ, కె సుబ్రహ్మణ్యం, పి రమణయ్య, జివి నీల, ఎంఎస్ వాసులు, నజీరుద్దీన్, భాస్కర్, కృష్ణయ్య, బాష, శీనయ్య, సిఐటియు నాయకులు ఎస్ సురేష్, ప్రసాద్, చంద్రయ్య పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ జయచంద్ర

సత్ప్రవర్తనతో మెలగాలి: సిఐ

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని, తోటి వారిని కుటుంబ సభ్యుల్లా భావించి నడుచుకోవాలని, ప్రభుత్వ కార్యకలా పాలకు విఘాతం కలిగించ కూడదని ఏర్పేడు మండలంలోని సుదీర్ఘ నేర చరిత్ర కలిగిన వ్యక్తులకు స్టేషన్ సిఐ జయచంద్ర సూచించారు. ఈ మేరకు వారికి స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు.

శాప్ చైర్మన్‌ను సన్మానిస్తున్న అతిథులు, ప్రముఖులు

ముగిసిన గ్రంథాలయ జాతీయ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన టెంపుల్ (టెక్నాలజీ, ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఫర్ అకడమిక్ అండ్ పబ్లిక్ లైబ్రరీ ఎంపవర్‌మెంట్) జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, వి ఎస్ యు విసి విజయ్ భాస్కర్, ద్రావిడ యూనివర్సిటీ విసీ దొరస్వామి, ఎస్‌వియు రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను గ్రంథాలయాలకు చేరువచేయాలని, దీని కోసం ఉన్న వివిధ రకాల సమాచారాన్ని ఏ ఐ ద్వారా కంప్యూటర్ డిజిటలైజేషన్ చేసి విద్యార్థిని విద్యార్థులకు సాంకేతిక ప్రక్రియ చేత వారి చేతుల్లో ఉన్న మొబైల్ కు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో గ్రంథాలయాలయ సమస్యలు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి నూతన గ్రంథాలయ పాలసీ ప్రక్రియని చేపడతామని సభాముఖంగా ప్రతినిధులకు తెలిపారు. లైబ్రరీ సైన్స్ పూర్వ విద్యార్థి కూడా అయినా శాప్ ఛైర్మన్ రవి నాయుడును, రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించిన వర్సిటీ కేంద్రీయ గ్రంథాలయ డైరెక్టర్ ఆచార్య కొంగర సురేష్ బాబును సదస్సుకి విచ్చేసిన ప్రతినిధులు, ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒప్పంద అధ్యాపకులు కిషోర్, సాదు రంగనాథ్, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు, లైబ్రరీ సైన్స్ విభాగ విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డును బాగు చేయండి..!
సిపిఎం నాయకుల నిరసన

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలో కొత్తపాలెం నుంచి ముసలిపేడు వరకు రోడ్డు పూర్తిగా గుంతలమయం అయిందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి వినిపిస్తూ రోడ్డుపై ఆదివారం వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పేడు మండల సిపిఎం కార్యదర్శి కరిముల్లా మాట్లాడుతూ ఈ రోడ్డుపై రోజూ వందల వాహనాలు వెళ్లడం వల్ల అత్యంత ప్రమాదకరంగా మారిందని, హాస్పిటల్ కి అంబులెన్స్ లో వెళు తున్న రోగుల ప్రాణాలు గాల్లో కలిసే ప్రమాదం వుందని ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగాయని తెలిపారు. ఇకనైనా అధికారులు, పాలకులు పట్టించుకుని కొత్తపాలెం నుంచి ముసలిపేడు వరకు నూతనంగా రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సిపిఎం నాయకులు రాంబాబు, డివైఎఫ్‌ఐ నాయకులు కునాల్, కురకాలువ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నరేగా నిధులతో గ్రామాల సమగ్రాభివృద్ధి

- రూ.100 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం
- అమృత్ సరోవర్ 2.0తో చెరువుల బలోపేతం
- 'ప్రజాశక్తి'తో డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో తిరుపతి జిల్లా పరిధిలో గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించిందని, అందులో భాగంగా నరేగా నిధులతో గ్రామాల భౌతిక స్వరూపాన్ని ప్రజోపయోగంగా మార్చుతున్నామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో ఉపాధి హామీ నిధులతో చేపట్టే వివిధ కార్యక్రమాలను ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రజాశక్తి : జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణానికి నరేగా నిధులు ఎంత కేటాయించారు?

డ్వామా పీడీ : జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా తిరుపతి జిల్లా పరిధిలో దాదాపు 100 కోట్ల రూపాయల నిధులను సిసి రోడ్ల నిర్మాణానికి, బీటీ రోడ్లు, మెటల్ రోడ్ల నిర్మాణానికి కేటాయించాం. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పలు గ్రామ పంచాయతీల పరిధిలో సిసి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. ప్రతిరోజు క్రమం తప్పకుండా 3 మండలాలకు పర్యటనను నిర్ణయించుకుని పనుల పరిశీలన కొనసాగుతోంది. సంక్రాంతి లోపు సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్దేశిస్తూ సూచనలు చేసింది. కలెక్టర్ వెంకటేశ్వర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై నిత్యం సమీక్షిస్తున్నారు.

ప్రజాశక్తి : జిల్లా వ్యాప్తంగా సీసీ డ్రైన్‌ల నిర్మాణానికి నిధులు కేటాయించారు.. కానీ పనులు ఎందుకు ప్రారంభం కాలేదు?

డ్వామా పీడీ : జిల్లా వ్యాప్తంగా నరేగా నిధులతో గ్రామాలలో సిసి డ్రెయినేజీల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కేటాయింపులు చేశాం. అయితే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిబంధనలలో భాగంగా లక్ష రూపాయలకు మించి డ్రెయిన్ల నిర్మాణాలకు నిధులు కేటాయింపు అనుమతులు లేవు. భారత ప్రభుత్వానికి ఉపాధి హామీ విభాగం, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక వినతిని కోరాం.. 50 వరకు కేటాయింపులు చేసేలా అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞాపన పత్రాన్ని పంపించాం. అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడ ఆగకూడదన్న ప్రభుత్వ సంకల్పంతో సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసాం. భారత ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే సిసి డ్రెయినేజీల నిర్మాణం కూడా త్వరలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

ప్రజాశక్తి : 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు అభివృద్ధి కార్యక్రమాలకు, ఉపాధి హామీకి ఎంత నిధులు ఖర్చు చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నారు?

డ్వామా పీడీ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటికే 100 కోట్ల రూపాయలు సిసి రోడ్లకు కేటాయించాం. గ్రామీణ ప్రాంతాలలో పశువులను పెంచుకునే వారికి అనిమల్ షెల్టర్స్ నిర్మాణానికి రెండు లక్షల 30 వేల రూపాయలను అందిస్తున్నాం. ఇంతే కాకుండా సిసి డ్రైన్లు లేని చోట సోప్ పిట్స్, ఉద్యానవన అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేస్తున్నాం. మొదటి దశలో వెయ్యి అనిమల్ షెల్టర్స్ నిర్మాణం చేయడానికి శ్రీకారం చుట్టాం. ఇప్పటికే కొన్నిచోట్ల నిర్మాణం పూర్తయి రైతులు వినియోగించే పరిస్థితులు ఉన్నాయి. మరికొన్ని చోట్ల నిర్మాణ దశలో అనిమల్ షెల్టర్స్ కొనసాగుతున్నాయి.

ప్రజాశక్తి : మిషన్ అమృత్ సరోవర్ 2.0 ద్వారా చెరువులను ఎలాంటి కార్యక్రమాలతో అభివృద్ధి చేస్తారు?

డ్వామా పీడీ : మిషన్ అమృత్ సరోవర్ 2.0 లో తిరుపతి జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీలలోని చెరువులను అక్కడి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణన్ని కల్పించేలా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఆయా గ్రామ పంచాయతీలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరికీ ఆమోదయోగ్యమైన అభివృద్ధి నిర్ణయా లను ప్రకటించి వారి మద్దతును తీసుకొని తీర్మానం చేస్తే ఆయా పంచాయ తీలలో చెరువు కట్టలను బలోపేతం చేయడం, కట్టపై నడక మార్గాలను ఆధునీకర ణతో నిర్మించడం, ప్రజలు వివిధ కార్యక్రమాలు నిర్వహిం చుకోవడానికి ఆమోద యోగ్యమైన ఏర్పాట్లను చెరువుల వద్ద చేస్తాం. పచ్చటి వాతా వరణంలో ఆయా గ్రామాల ప్రజలు జాతీయ పండుగ దినోత్సవాలను సంతోషం గా జరుపుకో వాలని అనువై న ఏర్పాట్లను చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రామ పంచాయతీ లలో చెరువులను అభివృద్ధి చేసుకోవ డానికి మక్కువ చూపే వారిని గుర్తించాలని సిబ్బందిన ఆదేశించాం. గతంలో మిషన్ అమృత్ సరోవర్ 1.0 జీరోలో 84 చెరువులను ఏడు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాం.

పిచ్చాటూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న జర్నలిస్టులు

ప్రెస్‌క్లబ్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు జర్నలిస్టులు పిచ్చాటూరు జర్న లిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు డి నాగయ్య ఆధ్వర్యంలో పిచ్చాటూ రు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా సి విజయ కుమార్ (జార్జ్)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బాబు నాయుడు, కార్యదర్శిగా బాబు, కోశాధికారిగా కన్నెప్పన్, సభ్యులుగా ఉమాశంకర్, కార్తీక్, విజయ్, భూపతి, రామ్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

ఆరణి శివను కలిసిన శివకాపు

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలో నిర్వహించిన మారథాన్ లో ముఖ్యఅతిథిగా ఆరణి శివ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ దళిత కాపు బీసీ అసోసియేషన్ ప్రసిడెంట్ డాక్టర్ శివ కాపు సాదర ఆహ్వానం పలికారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్వగృహంలో ఏపీ దళిత కాపు బీసీ అసోసియేషన్ అరణి శివని సన్మానించింది. ఈ సందర్భంగా ఆరణి శివ ఏపీ దళిత కాపు బీసీ అసోసియేషన్ కి రాజకీయాలకు అతీతంగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ జయరామయ్య, సెక్రటరీ ముని నరేంద్ర యాదవ్, కోశాధికారి ఆనంద్ లు పాల్గొన్నారు.

హక్కుల ఉల్లంఘనను సమైక్యతతో ఎదుర్కొందాం

రాష్ట్ర బీసీ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి బి భాస్కర్ యాదవ్

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి):
హక్కుల ఉల్లంఘనను బీసీలు సమైక్యతతో ఎదుర్కోవాలని బీసీ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బబ్బు భాస్కర్ యాదవ్ అన్నారు. చంద్రగిరి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చంద్రగిరి నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నేడు జరుగుతున్న సామాజిక బీసీల హక్కుల ఉల్లంఘన పై అందరూ స్పందించాలని, కష్టపడి మనకున్న హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీసీఈఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు తలారి గోపాల్ మాట్లాడుతూ నేడు సమసమాజ స్థాపనలో ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఐక్యమై ఉండాలన్నారు. ఎంతో మంది మహనీయులు సాధించిన బీసీ హక్కులను భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్ మాట్లాడుతూ యువతకు బీసీల అస్తిత్వం తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, తిరుపతి ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ డీన్ వీరబ్రహ్మం, గాంధ్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ, బీసీఈఎఫ్ ముఖ్యనాయకుడు పుట్టపర్తి నాగేశం, ఎమ్మిస్ రాష్ట్ర నాయకుడు దుర్గాదారి, కొరుటూరు సురేష్, చెరుకుపల్లి ఈశ్వరయ్య,శ్రావణ్ కుమార్, శేఖర్, భాస్కర్,జనార్దన్, పలువురు బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూలో దేశ్ కా ప్రకృతి పరిరక్షణ్ అభియాన్

ప్రజాశక్తి - క్యాంపస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆరోగ్య కేంద్రం, టిటిడి శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలోని ఎస్ఐ విద్యార్థినివిద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి భారత ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వశాఖ ఆదేశాలననుసరించి దేశ్ కా ప్రకృతి పరిరక్షణ్ అభియాన్‌ను ఆదివారం నిర్వహించారు. దేహంలోని మానవుల శరీర ప్రకృతి స్వభావం, పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆయుష్ మంత్రాలయం ద్వారా సిఎస్ఐఆర్, ఎన్ఐపిఎస్ఎస్ నిర్మించిన యాప్‌లో విద్యార్థుల దైనందిన దినచర్యలో చేసే పనులు, మానసిక శారీరక స్థితిగతులకు సంబంధించిన విషయాలను పొందుపరిచే తద్వారా విద్యార్థులు ఏదే సమస్యలతో బాధపడుతున్నారు, వారు ఏవిధమైన ఆరోగ్య నియమాలు పాటించాలనే విషయాలను విద్యార్థులకు యాప్‌లో పీడ్ చేసిన తర్వాత ఒక పిడిఎఫ్ రూపంలో అందించారు. తద్వారా విద్యార్థులు తమ ఆరోగ్య, మానసిక స్థితిని మెరుగుపరచుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుందని డాక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం వీసి ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి, చీఫ్-వార్డెన్ ప్రొఫెసర్ పి వెంకటరావు, విశ్వవిద్యాలయ డాక్టర్ డా.బి.బాలచంద్రశేఖర్, ఆయుర్వేద కన్సల్టెంట్ డా.చిరంజీవి, సిబ్బంది శేమాక్ మీన, టిటిడి ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రేణుదీక్షిత్, ఆయుర్వేద డాక్టర్లు ప్రొ.కె.శ్రీనివాసకుమార్, డా.ఎం.సోమేశ్వర్, డా.డి.భాస్కరరావు, డా.కె.హర్షవర్ధన్ అప్పాజీ, డా.చంద్ర కిశోర్ ధాగే, ఆయుర్వేద కళాశాల వైద్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతలు.. తప్పని పాట్లు

ప్రయాణికులకు ఇబ్బందులు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:
వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు తడ - శ్రీకాళహస్తి రహదారి గుంతల మయమైంది. ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తు న్న వాహనదారులకు ఆందోళన కలిగిస్తోంది. రహదారులు బాగుంటే ప్రయాణం సాఫీగా సాగుతుంది. వర్షానికి రోడ్డు బాగా కంకర తేలి అధ్వానంగా మారాయి. దీంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. గుంతలుపడి కంకర తేలి దుస్థితికి చేరిన రోడ్డు మరమ్మతుకు నోచుకోలేదు. సత్యవేడు నియోజ కవర్గం లో శ్రీ సిటీ లో పరిశ్రమలు ఉన్నాయి. బతుకుతెరువు కోసం ఆ పరిశ్రమలలో కార్మికులుగా జీవనం సాగిస్తున్న యువకులు ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్లి వస్తుంటారు. రాత్రి సమయంలో ఈ రోడ్డు మీదుగా వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రజలు, , ప్రయాణికులు వాపోతున్నారు. ఇతర ప్రాంతాల నుండి శ్రీ సిటీకి అధిక సంఖ్యలో భారీ వాహనాలు రకరకాల సామగ్రితో వచ్చి వెళుతుంటాయి. రాకపోకలు పరిశ్రమలో తయారైన వివిధ రకాల సామగ్రి తడ నుండి శ్రీకాళహస్తి మీదుగా బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు సంఖ్య అధికమైంది. పరిశ్రమలకి ముడిసరుకు తోపాటు వారు తయారుచేసే పలు రకాల వస్తువులు భారీ వాహనాల్లో అధికలోడ్‌తో వెళు తుంటాయి. భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు ధ్వంసమైంది. రోడ్డు గుంతలమయం కావడంతో ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ పరిశ్రమలకు కార్మికులు తీసుకెళ్లే ప్రైవేటు బస్సులు షిఫ్ట్ ప్రకారం కార్మికులతో ప్రయాణిస్తుంటాయి. కార్మికులతో వెళ్లే బస్సు ప్రయాణం కార్మికులకు ఆందోళన కలిగిస్తోంది. ద్విచక్ర వాహనం, కార్లు ఎక్కువ సంఖ్యలో ప్రయాణిస్తున్నాయి. నిత్యం ఈ రహదారి మీదుగా వందలాది మంది వాహన దారులు వెళుతుంటారు. రోడ్డుపై గుంతలు తప్పించే ప్రయత్నంలో చాలామంది ప్రమాదాల బారీన పడుతున్నారు. మరికొందరు ప్రాణాలు సైతం పోగొట్టుకున్న సందర్భాలు, సంఘటనలు చోటు చేసుకున్నాయి. అయినా అధికారుల్లో చలనం లేదు. వాహన చోదకుల భద్రత తమకేమీ పట్టదు అన్నట్లు రోడ్డు భవనాల శాఖ వారు వ్యవహ రిస్తూ రోడ్డు మరమ్మతులు పట్టించు కునేవారే కరువయ్యారు. ధ్వంసమైన రోడ్డును బాగుచేసి ప్రయాణికులు, కార్మికులు ప్రమాదాలకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

ఆర్చరీ క్రీడాకారులకు ఆర్థిక సాయం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు వాకర్స్, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ దాతృత్వంలో ఆర్చరీ క్రీడా పోటీలలో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన క్రీడాకారుడికి , జాతీయ స్థాయిలో పాల్గొన్న ఏడుగురు ఆర్చరీ క్రీడాకారులకు జ్ఞాపికలను బహూకరించారు. కోచ్ శంకర్‌ను సన్మానించి జ్ఞాపికను అందించారు. అనంతరం జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన క్రీడాకారుడు తరునీష్ జత్యకు 30 వేల రూపాయలు, కోచ్ శంకర్‌కి 20 రూపాయలను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు హాకీలో నేషనల్ స్థాయి ప్లేయర్లు ఉన్నారన్నారు. క్రికెట్ లోనూ జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, ఆర్చరీలో ఇంత మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని వారిని మంచి క్రీడాకారులు గా తయారు చేసిన కోచ్‌లను అభినంది స్తున్నానన్నారు. బంగారు పతకం సాధించిన క్రీడాకారుడు తరునీష్ జత్య ను ముఖ్యమంత్రి , మంత్రి లోకేష్ బాబు దగ్గరికి తీసుకెళతానని పేర్కొన్నారు. ఆర్చరీ క్రీడాకారులు త్వరలో ఒలంపిక్స్ స్థాయికి ఎదగాలని కోరారు. క్రీడాకారులు గూడూరుకి మంచి పేరు తేవాలని అన్ని రంగాల క్రీడాకారులకి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, హెల్త్ క్లబ్ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, వసంత్ కుమార్, సేగు వెంకటేశ్వర్లు, బెజవాడ రమేష్, లవకుమార్, కోటేశ్వరరావు, దీపక్ ఆకాష్, విజయ్, రవి కుమార్, చిరంజీవి, పురుషోత్తం, మునీఫ్ , క్రీడాకారులు, వాకర్స్ పాల్గొన్నారు.

ఆర్చరీ క్రీడాకారులతో ఎమ్మెల్యే సునీల్‌కుమార్

బ్యాంకు ఉద్యోగుల అన్నదానం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కపిలతీర్థం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబి ఈసిసి ప్రధాన కార్యదర్శి కాథన్వంత్ కుమార్, అధ్యక్షులు పి విజయభాస్కర్ మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా భక్తులకు , పేదలకు అన్నదానం చేశామని తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గత ఏడు సంవత్సరాల నుంచి అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులు ప్రజలందరికీ వివిధ ప్రయోజనాలను అందిస్తున్నాయని, ప్రజలందరూ బ్యాంకు ఖాతాలను పొంది బ్యాంకు లు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాస్కర్, జనార్ధన్, సుమలత, రేష్మ, నిర్మల, వెంకట లక్ష్మి, మహేష్, కేశవరెడ్డి, యజ్ఞేష్ బాబు, నట్రాజ, పవన్, లక్ష్మీపతి, శంకరరావు, నందగోపాల్ ఇతర బ్యాంకు ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

అన్నమయ్య సాంఘిక సమానత్వానికి ప్రతీక

ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆనాడే అన్నమయ్య సమాజంలో సాంఘిక సమానత్వానికి ప్రతీకగా నిలిచే రచనలు చేశారని, ఆయన వారసులుగా భావించుకుని ప్రతి ఏడూ అన్నమయ్య కాలిబాట మార్గంలో తిరుమలకు గోవింద మాలలు ధరించి వేలాదిమంది పాదయాత్రగా శ్రీవారిని దర్శించుకుంటున్నమని రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం రేణిగుంట-కడప మార్గంలోని కుక్కలదొడ్డి వద్ద సాగుతున్న పాదయాత్రలో భాగంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా అన్నమయ్య తిరుమలకు నడిచిన కాలిమార్గం అభివృద్ధి చేయాలని కోరుతూ పాదయాత్ర చేస్తున్నామన్నారు. అన్నమయ్య తిరుమల శ్రీవారికి స్వరార్చన చేశారని, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజంపేటలోని తాళ్లపాక గ్రామం సమీపంలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికైనా అన్నమయ్య నడయాడిన ప్రాంత వాసుల కోరిక మేరకు అన్నమయ్య కాలిబాటను టీటీడీ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇన్ని వేలమంది ఇన్నేళ్ళుగా భక్తి భావంతో గోవింద మాలలు ధరించి అన్నమయ్య కాలిబాట ద్వారా తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుమలకు చేరుకుంటున్నారని, వారికి టీటీడీ సరైన వసతులతో దర్శన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ పాదయాత్రలో రాజంపేట ఎమ్మెల్యే తో పాటు రాజంపేట వైసిపి బాధ్యులు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, ఆకేపాటి సాయిభరత్ రెడ్డి, కడప మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ఆకేపాటి అమర్నాథరెడ్డి మనువడు హేమ రాఘవరెడ్డి, సాయి అఖిల్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు దాసరి పెంచలయ్య, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి గాలిశెట్టి శంకరయ్య, ఆకేపాడు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

కృంగదీస్తున్న మధుమేహం..

ఒత్తిడి, కుంగుబాటు, కోపం, ఆందోళన, భయం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మధుమేహం.. శారీరకం గానే కాదు.. మానసికంగానూ దెబ్బతీస్తోందని.. 36 శాతం మంది బాధితులు కోపం, అపరాధ భావన, సిగ్గు, భయం, ఆందోళన, విచారం, ఒత్తిడి, కుంగు బాటు వంటి సమస్యలకు గురవుతున్నారని తాజా అధ్యయనంలో వెల్లడైంది. జర్మనీలోని హెన్రిచ్ హీన్ యూనివర్సిటీ, డసెల్ఫోర్డ్ పరిశోధకుల అధ్యయన నివేదిక లాన్సెట్ జర్నల్లో ప్రచురితమైంది. 'మధు మేహాన్ని ఎలా నియంత్రించాలి? దీనివల్ల ఇంకా ఏమేం సమస్యలు వస్తాయో?' అనే సందేహాలు.. జీవన నాణ్యత తగ్గిపోవడం, వైద్య ఖర్చులు పెర గడం, మందులు వాడుతున్నా చక్కెర స్థాయి నియంతణలోకి రాకపోవడం, ఆహారపుటలవాట్లను మార్చుకోవాల్సి రావడం, ఔషధ మోతాదు ఎక్కువై రక్తంలో చక్కెర స్థాయిలు ఆందోళనకర స్థాయిలో పడిపోతాయన్న భయం వంటివి.. షుగర్ పేషెంట్లు మానసిక సమస్యలకు గురయ్యేలా చేస్తున్నాయి' అని నివేదికలో పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ కలిపి 'డయాబెటిస్ డిస్ట్రెస్'గా వ్యవహరిస్తారు. టైప్-1 లేదా టైప్-2. ఏ రకం డయాబెటిస్ అయినా, జీవనశైలిలో మార్పుల ద్వారా నియంత్రణలో ఉంచు కోవాల్సిందే. క్రమం తప్పకుండా మందులు, ఇన్సులి న్ ఇంజెక్షన్లు తీసుకోవడం, నిత్యం వ్యాయామం చేయడం, శారీరకంగా చురుగ్గా ఉండడం, ఆహారపు టలవాట్లను నియంత్రించుకోవడం వంటివి తప్పని సరి. మానసిక ఆరోగ్యం అంతగా బాగుండని వారికి ఇవన్నీ సవాళ్లుగా కనిపిస్తున్నాయని పరిశోధకులు వివరించారు. కాబట్టి, మధుమేహంతో బాధపడే వారు 'డయాబెటిస్ డిస్ట్రెస్' లక్షణాలకు సంబంధిం చిన పరీక్షలు చేయించుకుని, ముందే వైద్యుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ మానసిక సమస్యల ముప్పును గుర్తించిన అంతర్జాతీయ మధు మేహ సమాఖ్య (ఐడీఎఫ్). ఇన్సులిన్ను కనిపెట్టి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా 2021లో మూడేళ్ల ప్రచారోద్యమాన్ని ప్రారంభించింది. అది ఈ ఏడాదితో పూర్తయింది. ఐడీఎఫ్ తాజా సర్వేలో మధుమేహ బాధితుల్లో 77 శాతం మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నట్టు వెల్లడైంది. దీంతో 2024-26 దాకా కూడా 'డయాబెటిస్ అండ్ వెల్బీ యింగ్ థీమ్ ప్రపంచ మధుమేహ దినాన్ని నిర్వ హించాలని ఐడీఎఫ్ నిర్ణయించింది.



నివేదికలో ముఖ్యాంశాలు

20 శాతం సాధారణ ఆరోగ్యవంతులతో పోలిస్తే. టైప్-1, టైప్-2 మధుమేహ బాధితుల్లో డిప్రెషన్ బారిన పడే ముప్పు 2-3 రెట్లు అధికం. వ్యాకులత, ఆదుర్దా, చింత వంటివాటితో బాధపడే ప్రమాదం 20 శాతం అధికం.

3 శాతం డయాబెటిస్ బాధితుల్లో 63 శాతం మంది దానివల్ల కాలక్రమంలో వచ్చే దుష్ప్రభావాలు, సమస్యల గురించిన ఆందోళన తమ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని పేర్కొన్నారు.

28 శాతం మధుమేహ సమస్య ఉన్నవారిలో 28 శాతం మంది.. తమ పరిస్థితిపై సానుకూల భావనలు కలిగి ఉండడం కష్టంగా అనిపిస్తోందన్నారు.

అసాధారణ ఆహారపుటలవాట్లు

టైప్-1 మధుమేహంతో బాధపడేవారిలో ఈటింగ్ డిజార్డర్స్. అంటే అసాధారణ ఆహారపుటలవాట్లు వచ్చే ముప్పు సాధారణ ఆరోగ్యవంతులతో పోలిస్తే రెండు రెట్లు ఎక్కువ. టైప్-1 బాధిత మహిళల్లో 'డయాబులీమియా' సమస్య ఎక్కువగా ఉంటోంది. డయాబులీమియా అంటే.. బరువు తగ్గడం కోసం తీసుకునే ఇన్సులిన్ పాళ్లను తగ్గించేసుకోవడం. ఇక టైప్-2 మధుమేహుల్లో.. అతిగా తినేసే సమస్య అధి కంగా కనిపిస్తున్నట్టు అధ్యయనంలో తేలింది.

చెవిరెడ్డి మైండ్ గేమ్ ఆడటం మానుకోవాలి: టిడిపి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ, రామచంద్రాపురం: 'తప్పుడు రాతలు రాయించటం.. మైండ్ గేమ్ ఆడటం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని, వాటిని మానుకోవాలని తిరుపతి రూరల్ మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే నానిని రూరల్ మండలం లింగేశ్వర నగర్, సాయి నగర్, కేసీ పేట, అవిలాల, బ్రాహ్మణ పట్టు, పద్మావతిపురం పంచాయతీల సర్పంచులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పంచాయతీల సమస్యలు తెలిపిన విషయం విదితమే. ఇది జరిగిన కొంత సేపటికి అపరిచితుడు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎనలేని ప్రేమ చూపుతూ ఇంటికి పిలవటం, వారి ద్వారా బురద జల్లించే ప్రయత్నం చేయటం, దాన్ని చెవిరెడ్డి అనుకూల మీడియాలో ఆవాకు చవాకులుగా రాయించడంపై ఆదివారం తిరుపతి రూరల్ మండలంలోని టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన పలు పంచాయతీల సర్పంచులకు ఇంటికి పిలిపించి సర్పంచ్ విధులకు ఆటంకం కలిగిస్తే ఉద్యమిస్తానని మాజీ ఎమ్మెల్యే తెలపడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పంచాయతీలను నిర్వీర్యం చేయించి ఇప్పుడు తాను ఉద్ధరిస్తానని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. 2019 నుండి 2024 వరకు పంచాయతీలకు సంబంధించిన నిధులను, పంచాయతీల ఆదాయాన్ని వదల కుండా దిగమింగిన విషయం అందరికీ తెలుస న్నారు. వైసిపి పాలనలో పంచా యతీల ఉనికిని ప్రశ్నార్థ కంగా మార్చిన విష యం మరిచిపోతే ఎలాగని కుళాయి వేయడానికి తమ పంచాయతీలో నిధులు లేవని, మీరు నిధులు మంజూరు చేస్తే కుళాయిలు వేయించుకుంటామని సర్పంచ్ ఎమ్మెల్యేని కోరారని, అందుకు ఎమ్మెల్యే సరేనని చెప్పటం తప్పా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి 14 ,15 వ ఆర్థిక ప్రణాళికల నిధులను సర్పంచులకు ఇవ్వకుండా కాజేసినప్పుడు ఎందుకు రాయించలేదన్నారు? మీ పార్టీ సర్పంచులు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే నానిని కలవడంతో నీ బండారం బయటపడుతుందోనని భయపడి డైనింగ్ టేబుల్ రాజకీయాలకు తెరతీయటం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యేగా నీకు చేతనైతే చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని మాజీ ఎమ్మెల్యే ను ఈశ్వర్ రెడ్డి కోరారు. ఇకనైనా నీ డైనింగ్ టేబుల్ రాజకీయాలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యేకు కూటమి పార్టీల నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి రెడ్డి, పద్మావతి పురం సర్పంచ్ గణపతి నాయుడు, ఉప సర్పంచ్ సునీల్ చౌదరి, అలిమినేని మధునాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి: గుంత లక్ష్మణ్

ప్రజాశక్తి - క్యాంపస్ : ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఏబిఆర్ఎస్ఎం నేత గుంత లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆ సంఘం ప్రతినిధుల సమావేశం ఎస్వియులో రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య వైవి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆ సంఘం జాతీయ కార్యదర్శి గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో సామాజిక మాధ్యమాలు, మత్తు పదార్థాలు, పరిపక్వత లేని ప్రేమ పరిచయాలు మొదలైన వాటి ద్వారా ప్రలోభాలకు గురై పక్కదారి పడుతున్న విద్యార్థినివిద్యార్థులను సరియైన దారిలో నడిపించే బాధ్యత తల్లిదండ్రుల కంటే కూడా ఉపాధ్యాయులపైనే అధికంగా ఉందన్నారు. అందుకు అనుగుణంగా అధ్యాపకులు అందరూ విద్యార్థినివిద్యార్థులను జాతీయభావాలు కలిగి దేశ అభివృద్ధికి తోడ్పడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలని కోరారు. 2047 కు భారతదేశం స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు సంబరాన్ని జరుపుకోనున్న సందర్భంగా భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దే విధంగా పాఠ్య ప్రణాళికలలో ఆధునిక విజ్ఞానాన్ని చేర్చి ప్రపంచ దేశాలకు దీటుగా భారతీయ విద్యార్థిని విద్యార్థులను తయారు చేయవలసి బాధ్యత విద్యాసంస్థలు, అధ్యాపకులపైనే వుందన్నారు. బి ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో తయారుచేసిన ప్రపంచంలోనే అతి గొప్పదైన, పెద్దదైన భారతీయ రాజ్యాంగం 75 వ సంవత్సరాల దినోత్సవం జరుపుకోనున్న సందర్భంగా భారతీయ రాజ్యాంగం ఔచిత్యాన్ని, గొప్పతనాన్ని ప్రతి ఒక్క విద్యార్థి కూడా తెలుసుకునే విధంగా ఈ విద్యా సంవత్సరంలో ఏబిఆర్ఎస్ఎం ఆధ్వర్యంలో కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన సదస్సులను నిర్వహిస్తామని వీటిని జయప్రదం చేయవలసిన బాధ్యత ఏబిఆర్ఎస్ఎం ప్రతినిధులపైన ఉందన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు ఆచార్య వరదరాజన్ , ఆచార్య రాజశేఖర్, ఆచార్య బాలాజీ, డాక్టర్ బాలసుబ్రమణ్యం, డాక్టర్ రమేష్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ చంద్రశేఖర్ ,డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ కుమార్, వివిధ విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ డిగ్రీ ,జూనియర్ కళాశాలలో ,ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

స్కౌట్ విద్యార్థిని అభినందిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

స్కౌట్ విద్యార్థికి ఎమ్మెల్యే అభినందన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలకి చెందిన స్కౌట్ విద్యార్థి ఎస్ శ్రీనివాసులును శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదివారం అభినందిం చారు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రాజ్యపురస్కార్ సర్టిఫికెట్ పొందిన ఎస్ శ్రీనివాసులుకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్కౌట్ మాస్టర్ ఎస్ కె అజారుద్దీన్, సహాయ కమిషనర్ పార్వతి, స్కౌట్ మాస్టర్ యోగానందం, పాఠశాల కమిటి ఛైర్మన్ రజియా పాల్గొన్నారు.

ఎస్‌బిబి మెడికేర్ ఆధ్వర్యంలో

టాటా ఎనర్జీ డ్రింక్‌లు పంపిణీ

ప్రజాశక్తి క్యాంపస్: తిరుపతి ఎస్వీ యూని వర్సిటీలో ఆదివారం ఉదయం నిర్వహించిన 'ఉయ్ రన్ ఫర్ తిరుపతి' కార్యక్రమంలో తిరుపతి తిలక్ రోడ్ లో ఉన్న ఎస్‌బిబి మెడికేర్ ఆధ్వర్యం లో టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్ ను ఉచితంగా పంపిణీ చేశారు. తిరుపతి నగరం నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు ఈ కార్యక్రమానికి తరలి రావడంతో 5 వేల మందికి టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్‌తో పాటు అరటి పండ్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఎస్ బి బి మెడికేర్ ఎండి లోకేష్ చౌదరి, చేతన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉదయం 5 గంటలకే పెద్ద సంఖ్యలో తరలి రావడంతో క్రీడాకారులు ఎనర్జీగా ఉండేందుకు టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్ తో పాటు అరటి పండ్లు పంపిణీ చేశామన్నారు. క్రీడాకారులు ఎక్కడ అలసిపోకుండా దృఢంగా ఉండేందుకు ఇవి పంపిణీ చేశామన్నారు. క్రీడాకారులకు ఎస్ బి బి మెడికేర్ తరపున తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఉయ్.ఫర్ రన్ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు తో పాటు తిరుపతి డిఎస్పి వెంకటనారాయణ క్రీడాకారులు హాజరయ్యారు. గతంలోనూ ఎస్ బి బి మెడి కేర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఉచితంగా ఎనర్జీ డ్రింక్ తో పాటు పండ్లు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. తమ మెడికేరా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహించినట్టు చెప్పారు. ఎస్ బి బి మెడికేర్ ఆధ్వర్యంలో రన్ ఫర్ కార్యక్రమంలో ఉచితంగా టాటా ఎనర్జీ డ్రింక్ పంపిణీ శామని తెలిపారు.

ఎస్‌బిబి మెడికేర్ ఆధ్వర్యంలో ఎనర్జీ డింక్ పంపిణీ చేస్తున్న దృశ్యం

చదువుతోనే సమాజంలో గుర్తింపు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని మినీ గురుకులం బాలికల పాఠశాల ప్రధానో పాధ్యా యు లు మేరిప్రియత పేర్కొ న్నారు. గూడూరు పురపాలక పరిధి లోని గాంధీనగర్‌లోని మినీ గురు కులం బాలికల పాఠశాలలో అంగరంగ వైభవంగా మెగా పేరంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపా ధ్యాయులు మేరిప్రియత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యల్లసిరి గోపాల్ రెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూనే సమాజంలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రుల కృషి అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వారిజమ్మ మెడికల్ ఆఫీసర్ జ్యోతి , మెడికల్ హెల్త్ సూపరువైజర్స్ మస్తానయ్య ,ఉమ, రొటేరియన్ ఆడిటర్ రామ్మోహనరావు ,గూడూరు రెండవపట్టణ పోలీస్ సిబ్బంది ,వైద్యాధికార సిబ్బంది, మినీ గురుకులం బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థునులు పాల్గొన్నారు.

పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పాల్గొన్న అతిథులు

ఘనంగా కార్తీక వన భోజన మహోత్సవం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి అనంతవీధి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం వేడుకలు తిరుపతి రూరల్ రామాపురం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వీధి వాస్తవ్యులు ఆముదాల తులసీ రామ్ మాట్లాడుతూ. తిరుపతిలో మొట్ట మొదటి సారిగా అనంతవీధి కుటుంభ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించడం చాలా ఆనందం గా ఉందని తెలిపారు. బలిజ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ఐక్యమత్యమే మహాభలం అనే నినాధం తో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని దీనికి సహకరించిన అనంతవీధి కుటుంభ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. రానున్న రోజులలో తమ వీధి అభివృద్ధి కార్యక్రమాలు కూడా సమిష్టి కృషితో నిర్వర్తించి అనంతవీధి కుటుంభ సభ్యుల అభివృద్ధి శ్రేయ్యేస్సే ధ్యేయం గా పనిచేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో అనంత వీధి వాస్తవ్యులు ఆముదాల తులసీ రామ్, అనంత సత్య, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ఆముదాల గిరి, పట్టెం ప్రకాష్, కాంద్ర విజయ భాస్కర్, చెరుకుల మునిరత్నం, చెరుకుల నీలాద్రి, అవిశెట్టి ప్రభాకర్, %ఔ ా% విజయ్, %ఞా% బుజ్జి, ఇర్ల గుణశేఖర్, %క్ష్మ క్ష్మ% శ్రీనివాసులు, ఆముదాల సతీష్, శేషాద్రి, చెంగయ్య, చిన్న, రమణ, తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌పి వివి రమణకుమార్‌ను సన్మానిస్తున్న బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు

ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడుగా

ఆనిమెళ్ల శివకుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య అధ్యక్షులుగా ఆని మెళ్ల శివ కుమార్ ను ఆదివారం గూడూరు పట్టణంలోని మంగమూరి సీతమ్మ బ్రాహ్మణ భవనం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు డిఎస్పి వివి రమణకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆని మెళ్ల శివ కుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే ఈ భవనంలో 13 సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. తమ సంఘం ద్వారా గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించామన్నారు. కమిటీ సభ్యుల సహకారం మరువలేని దన్నారు. అనంతరం సంఘం గౌరవ అధ్యక్షుడిగా యర గుడి పాటి చలపతి రావు ను ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు అధ్యక్ష, గౌరవ అధ్యక్షులుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కడివేటి రామ్మూర్తి,సుబ్బారావు, వెంకటేశ్వరరావు, సుబ్రమణ్యం, రావూరి సత్యనారాయణ, వి .శ్రీనివాస కుమార్ , లలితమ్మ పాల్గొన్నారు.

నేడు కోటి దీపోత్సవం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కోటి దీపోత్సవం 9వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బత్తల దిలీప్ కుమార్, ఈఎస్ శ్రీకాంత్ లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 9న సోమవారం ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ సాయిరాం స్కూల్‌కు జాతీయ అవార్డు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక శ్రీ సాయిరాం స్కూల్ విద్యా సంస్థకు జాతీయ స్థాయి 'ట్రైల్ బ్లాజర్' అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాద్ హైటెక్ సిటీ, రతన్ టాటా హాల్‌లో శ్రీ సాయిరాం స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎనమల జనార్ధన్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును అందుకొన్నారు.గ్రామీణ ప్రాంతంలో విద్యా సంస్థ నెలకొల్పి తక్కువ కాలంలోనే మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కృతి సంప్రదాయాలు, కష్టపడే తత్వం, సమాజం పట్ల అవగాహన వంటివి విద్యార్థులకు నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్నందుకు ఆ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోటీ పరీక్షల్లో తమ ప్రతిభ కనపరుస్తున్నందుకు ఇందుకు ఉదాహరణ. 23 సంవత్సరాలుగా సాయిరాం స్కూల్ పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించడమే కాక పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ తిరుగులేని ఆధిక్యత ప్రదర్శిస్తూ తన పరంపర కొనసాగిస్తోంది. స్కూల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఆధునిక సాంకేతికను ప్రవేశ పెట్టారు. రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో తీర్చి దిద్దారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు, నిరంతర పర్యవేక్షణ సాయిరాం స్కూల్ ప్రత్యేకత. ఈ విషయమే తమ స్కూలుకు మంచి గుర్తింపు తెచ్చేందుకు కరస్పాండెంట్ జనార్ధన్ రెడ్డి నిర్విరామంగా కృషి చేశారు. శ్రీ సాయిరాం స్కూల్ ప్రతిభను గుర్తించి జాతీయస్థాయి బ్రెయిన్ ఫీడ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ సిబిసిఐడి జెడి లక్ష్మీ నారాయణ, మెగాసేసే అవార్డు గ్రహీత సోనం వాన్చుక్, లడక్, ఇంటర్నేషనల్ స్కూల్ సిఇఓలు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా వుందని, తనకు సంతృప్తినిచ్చిందని కరస్పాండెంట్ ఆదివారం విలేకరులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూపాల్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అభినం ద న లు తెలిపారు.



లభించిన ప్రశంసాపత్రం

అవార్డు అందుకుంటున్న శ్రీ సాయిరాం స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎనమల జనార్ధన్ రెడ్డి